సెప్టెంబరు 6, 2002

## విదేశాల్లో వైద్య ఖర్చులకు విదేశీ మారకం విడుదల ఇకపై సులభం

అనవసర జాప్యం, ఇబ్బందులు లేకుండా, విదేశాల్లో వైద్య సేవలు పొందే నిమిత్తం పౌరులకు 50,000 అమెరికన్ డాలర్ల వరకు విదేశీ ద్రవ్యాన్ని అందేలా చేయాలని రిజర్వు బ్యాంకు నిర్ణయించింది. ఈ సౌకర్యాన్ని పొందేందుకు పౌరులు ఇకపై, సంబంధిత వైద్యుడు/హాస్పిటల్ నుండి ఖర్చుల అంచనాను సమర్పించనవసరం లేదు. దరఖాస్తుదారుని స్వంత పూచీ ప్రకటన చేస్తే చాలు. విదేశ ద్రవ్యపు విలువను దేశీయ కరెన్సీలో చెక్కు ద్వారా గాని, తమ బ్యాంకు ఖాతా నుండి గాని చెల్లించవలసి ఉంటుంది.

ఇప్పటివరకూ ప్రస్తుత నిబంధనల ప్రకారం పౌరులు విదేశాల్లో వైద్య సేవలు పొందాలంటే, సంబంధిత డాక్టరు లేదా హాస్పిటల్ నుండి, సదరు వైద్యం కోసం అయ్యే అంచనా వ్యయాన్ని, విదేశీ ద్రవ్యాన్ని విడుదల చేసే అధీకృత డీలరు బ్యాంకుకు సమర్పించేవారు.

గత కొద్దికాలంగా బ్యాంకు విదేశీ మారక ద్రవ్యం విడుదలకు సంబంధించి, ప్రస్తుతం అమల్లో ఉన్న అనేక నియమ నిబంధనలను సమీక్షిస్తోంది. దీనికి సంబంధించి తత్సంబంధమైన ప్రస్తుత విధానాలను సరళీకృతం చేయడం కోసం అనేక చర్యలు తీసుకొంటోంది. వైద్య ఖర్చుల నిమిత్తం విదేశీ ద్రవ్యాన్ని మరింత

సులభంగా అందేలా చూడటం, సరళీకృత విధానంలో మరో ముందడుగుగా చెప్పవచ్చును.

సవరించిన విధానానికి సంబంధించిన సమగ్ర మార్గదర్శకాలను అధీకృత డీలర్ బ్యాంకులకు జారీ చేస్తున్నారు.

అల్పనా కిల్లావాలా
జనరల్ మేనేజరు

పత్రికా ప్రకటన 2002-2003/264.